# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఫిబ్రవరి 13, 2013

## రాజ్య సభ ఉప ప్రతిపక్ష నాయకులు, బీజేపి ప్రధాన సంవాద్దాత

## శ్రీ రవి శంకర్ ప్రసాద్ గారి పత్రికా ప్రకటన

### మారో కుంబకోణం – స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి అధిక అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వం యు.పి.ఎ.

ఫిన్మెక్కానికా అనే ఇటాలియన్ రక్షణ సంస్థ ద్వారా రూ. 3546 కోట్ల అగస్తావెస్ట్లాండు హెలికాప్టర్ల కొనుగోలు లావాదేవీలో చాలా పెద్ద మొత్తంలో రూ. 350 కోట్ల ముడుపులు చెల్లించినట్టు అవినీతి ఆరోపణలు బహిరంగంగా గత సంవత్సరం రోజులుగా వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆ విషయంలో విచారణను ఎందుకు ఆదేశించలేదన్న తీవ్ర చింతకు గురి చేస్తున్నది. రక్షణ కొనుగోళ్ల నియమాల ప్రకారం ముడుపులు చెల్లించడం తీవ్ర అవినీతి అయినప్పటికీ అటువంటి పనికి పాల్పడడం తీవ్ర అవినీతిని బయట పెడుతున్నది. ఈ విషయంలో ఈ క్రింది విషయాలు చాలా ముఖ్యమైనవి:

1. అగస్తావెస్ట్లాండు హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందం 2007లో కుదిరినప్పటికీ ఆ ఒప్పందంమీద సంతకాలు పిబ్రవరి 2010లోనే చేసారు.
2. సుమారు గత సంవత్సరం రోజులుగా ఆ లావాదేవీలపై ఎన్నో ప్రశ్నలు లేకెత్తించినప్పటికీ, ముఖ్యంగా ఇండియన్ ఎక్స్ప్రెస్ దినపత్రికలో, దానికి ఇటలీలో మాత్రమే అవినీతి ఆరోపణలు చేసారు.

దానిలో భారత మధ్యవర్తులు, గత వాయుసేన ప్రధానాధికారి సహచరుల ప్రమేయం ఉన్నట్టు వరుసగా చాలా వార్తలు వచ్చాయి. టైమ్స్ నౌ అనే వార్తా చానల్ దీనిపై దీర్ఘ పరిశోధన తరువాత తయారు చేసిన నివేదికను మార్చి 27, 2012

1. నాడు చూపించిన నివేదికలో ఢిల్లీ పోలీసు సంస్థ కోసం చేసిన ఈ అమ్మకాలకుగాను ఆగస్తాపెస్తాండు, గంటన్ లిమిటెడ్ అనే సంస్థకు 8 నుండి 15 శాతం వరకు ముడుపులు చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకోన్నాదని తెలిపింది. దీనినిబట్టి చూస్తె ఆ హెలికాప్టర్ కంపెనీకి ముడుపులు అప్పచెప్పే అలవాటు ఉన్నదని, అది ఈ అవినీతి ఆరోపణల విశ్వసనీయతకు తోడ్పడుతూ, విచారణకు తావిస్తున్నది.
2. వీటన్నింటి వెలుగులో ప్రభుత్వం ఈ విచారణను ఎందుకు జరిపించలేదు, అంతేగాక రక్షణ మంత్రి ఎ.కె. అంథోని ఆ లావదేవీలో ఎటువంటి ఒడుదుడుకూ లేదని పార్లమెంటులో చెప్పారు.
3. ఇటాలియన్ అధికారులు అమ్మకం చేసిన ఫిన్మెక్కానికా కంపెనీపై విచారణ జరుపుతున్నారని తెలుస్తున్నది, అంతేగాకుండా, ఆ కంపెనీ ప్రధానాధికారిని భారత్ కు చేసిన అమ్మకాలలో ముడుపులు చెల్లించిన విషయంలో అరెస్టు కూడా చేసారు.
4. ఇటాలీ నుండి తమకు అటువంటి విషయము ఏమీ అందలేదనే భారత ప్రభుత్వం వాదనలో నిజంలేదని ఈ క్రింది కారణాల వలన తెలుస్తున్నది:
   a. భారత ప్రభుత్వం ఈ విషయంలో ఏమిజరిగిందని ఇటాలి ప్రభుత్వాన్ని ఉన్నత స్థాయిలో కోరిందా?
   b. ఇటాలీ యొక్క దౌత్యవేత్తను పిలిచి భారత దేశానికి ఈ విషయం యొక్క ప్రాముఖ్యతను వివరించారా?
   c. రక్షణ శాఖ తమ అధికారులను వివరాల కోసం ఇటలీకి పంపించారా?
5. ఒకవైపు అమ్మకందారుడి సొంత దేశం ఈ అవినీతి అమ్మకంలోకి విచారణ జరుపుతూ ఉంటే, ఎవరోఒకరు ఏదోఒక కారణంవలన ఈ విచారణను ఆలస్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు.
6. చర్యతీసుకొనేందుకు ముందుకు రాకపోవడంలో ఆ కంపెనీ యొక్క ఇటాలియన్ సంబంధం ఏమైనా ఉన్నదా అన్న న్యాయమైన ప్రశ్న రేకేత్తుతున్నది. బోఫోర్స్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం క్వట్రోఖి ని కాపాడడానికి ఎన్ని అవస్థలు పడిందో మనకి తెలుసు.

కుంబకోణాలు, అవినీతి అనేవి ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన చిహ్నాలుగా వెలిసాయి, ఎందుకంటే అటువంటి ప్రభుత్వాదాయానికి ముప్పుతెచ్చే వార్తలు పదే పదే తలెత్తుతున్నాయి. అలా ఈ ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన ప్రభుత్వంగా నిలిచింది. బీజేపి ఈ విషయాన్ని పార్లమెంటులోను, బయటా

1. రేకెట్టించేందుకు పూనుకొంటూ, ప్రధాన మంత్రి, సోనియా గాంధి, రక్షణ శాఖా మంత్రుల బాధ్యతను గురించి ప్రశ్నిస్తుంది. ఈ హెలికాప్టర్ల కొనుగోలు వివాదాన్ని ఆపివేసి, దానిని పునఃపరిశీలించాలని బీజేపి కోరుతున్నది.
2. ఇటాలియన్ కోర్టులు ఈ విషయంలో నిర్ణయం తీసుకొన్న తరువాత అన్నింటికీ మించి ఎవరు ఆ ముడుపులు పొందారు అన్న విషయాన్నీ తెలుసుకొనే హక్కు మన దేశానికి ఉన్నది.

(ఒ.పి. కోహ్లి)

కేంద్ర కార్యాలయ అధికారి